క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ: నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో 33/11 లైన్లకు మరమ్మతులు చేస్తున్నందున శుక్రవారం ఉదయం 7:00 గంటల నుంచి 9:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏడీ వేణుగోపాలాచార్యులు గురువారం తెలిపారు. 11కేవీ బస్టాండ్ ఫీడర్, 11కేవీ రాజీవ్ పార్క్ ఫీడర్, 11కేవీ రాక్ హిల్స్ కాలనీ ఫీడర్, 11 కేవీ శివాజీ నగర్ ఫీడర్, 11కేవీరామగిరి ఫీడర్ పరిధిలోని టీచర్స్ కాలనీ, మాధవ రెడ్డి, శ్రీ నగర్, హౌసింగ్ బోర్డు, ఎన్జీ కాలేజీ, మీర్‌బాగ్, సూర్యనగర్, రాక్ హిల్స్, సాయిశ్రీ, ఎస్ఎల్ఎస్ స్వామి, ఎలీషాలా కాలనీ, సూర్యలంక కాంప్లెక్స్, పూజిత అపార్ట్‌మెంట్, బీట్ మార్కెట్, శివాజీ నగర్, సావర్కర్ నగర్, గాంధీ నగర్, రామగిరి, బస్టాండ్, డాక్టర్స్ కాలనీ, సతీష్ నగర్, అన్సారీ కాలనీ, విద్యానగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

షాదీఖానా చైర్మన్‌గా ఫరీద్



ఫరీద్‌కు నియామకపత్రం అందజేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల: పట్టణంలోని షాదీఖానా అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని గురువారం నియమించారు. కమిటీ చైర్మన్‌గా షేక్ ఫరీద్, కమిటీ సభ్యులుగా షేక్ ఖాజమీయా, మహ్మద్ జమీరా బేగం, షేక్ భసీర్, షేక్ మోహినోద్దీన్‌లతో పాటు కన్వీనర్‌గా చిట్యాల తహసీల్దార్ ఉన్నారు. ఈమేరకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

నల్లగొండ: బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం సంఘం జిల్లా కమిటీని గురువారం నల్లగొండలోని విద్యుత్ గెస్ట్‌హౌజ్‌లో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఐతరాజు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వట్టికోటి రమేష్, కోశాధికారిగా పొట్టబత్తుల నవ్య, మహిళా ప్రతినిధిగా కాసర్ల ఉమామహేశ్వరీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బీసీల మహాధర్నా వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 15న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించే బీసీల మహాధర్నాను జయప్రదం చేయాలని బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం రాష్ట్ర నాయకులు గడిలకుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో ఫోరం నాయకులు మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సుర్వి యాదయ్య, ప్రణీల్‌చందర్, సుప్ప ప్రకాష్, వల్లూరి వీరేష్, నవీన్‌సాగర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న గ్రామస్తులు

మర్రిగూడ: మండలంలోని అజ్జిలాపురం గ్రామానికి చెందిన మెగావత్ లచ్చిరాంనాయక్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ యువకులు గురువారం లచ్చిరాంనాయక్ కుటుంబసభ్యులను పరామర్శించి రూ.54,500 ఆర్థికసాయం , 50కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మెగావత్ చందునాయక్, ముద్దం శ్రీధర్, మెగావత్ వేణుకుమార్, రమేష్, కిషన్, జైపాల్, గోపాల్, లక్ష్మణ్, రమేష్, శంకర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల్లో మహిళలను చేర్పించాలి

కట్టంగూర్ : స్వయం సహాయక సంఘాల్లో మహిళలను చేర్పించాలని ఏపీఎం కస్పరాజు సైదులు అన్నారు. గురువారం కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. కార్యక్రమంలో సీసీలు కారింగు శంకర్, సంఘబంధం కార్యదర్శి ఎస్కే రజియాబేగం, యామిని, వీఓఏలు ఉన్నారు.

మౌలిక వసతులు కరువు

- ఒక్క వీధిలో కూడా లేని డ్రెయినేజీ
- అస్తవ్యస్తంగా విద్యుత్ తీగలు
- సరిపడా అందని కృష్ణా జలాలు
- అభివృద్ధికి ఆమడ దూరంలో కాశవారిగూడెం



మునుగోడు: మండల కేంద్రానికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ గ్రామంలో నేటికీ మురుగు కాల్వల నిర్మాణం చేపట్టలేదు. మంచినీరు కూడా అరకొరగా సరఫరా అవుతోంది. కనీస సౌకర్యాలు కరువై మునుగోడు మండలంలోని కాశవారిగూడెం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచింది.

110 ఇళ్లలో 450 మంది నివాసం..

ఏడాది క్రితం వరకు కల్వలపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న కాశవారిగూడెంను ప్రభుత్వం గత ఏడాది నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసింది. కానీ నేటికీ ఆ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయలేదు. అంతే కాదు ఆ గ్రామ పరిపాలన బాధ్యతలు పాత గ్రామ పంచాయతీ కల్వలపల్లి గ్రామ అధికారులే నిర్వహిస్తున్నారు. ఆ గ్రామంలో మొత్తం 110 గృహాలు ఉండగా వాటిలో 450 మంది నివాసం ఉంటున్నారు. ఆ గ్రామంలో నివసించే ప్రజల్లో దాదాపు సగానికిపైగా నిరక్షరాస్యులు కావడంతో ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయించారు. పనులు కొనసాగుతున్నాయి.

ఇద్దరికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

కాశవారిగూడెంలో సగం మంది నిరుపేదలైతే ఇద్దరికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. అనేక సమస్యలతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు, ఎమ్మెల్యే చొరవ తీసుకుని గ్రామంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కాశవారిగూడెం ప్రజలు కోరుతున్నారు.

గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు ఇవీ..

- కాశవారిగూడెం గ్రామంలో ఏ ఒక్క వీధిలో కూడా మురికి కాల్వలు నిర్మించలేదు.
- భూగర్భ జలాలు అడుగంటడంతో గ్రామ పంచాయతీ బోరు నీరు తగ్గి సరపడా నీరు అందక ప్రజలు వ్యవసాయ బోర్ల నుంచి తెచ్చుకుంటున్నారు.
- కృష్ణా జలాలు వస్తున్నప్పటికీ ఆ గ్రామ ప్రజలకు సరిపడా సరఫరా కావడం లేదు.
- విద్యుత్ తీగలు అస్తవ్యస్తంగా ఉండి ఇళ్లపై వేలాడుతున్నాయి
- గ్రామానికి బస్సు సౌకర్యం లేదు.
- గ్రామ పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయలేదు
- సగానికిపైగా వీధుల్లో సీసీ రోడ్లు లేవు.

నీళ్లు అందరికీ సరిపోవడం లేదు



మా గ్రామంలోని ప్రజలందరికీ సరిపడా తాగు నీరు అందక ఇబ్బంది పడుతున్నాం. ఎండ కాలం నుంచి మంచినీటి బోరు తక్కువగా పోస్తుండడంతో నీళ్లు అందరికీ సరిపోవడం లేదు. కృష్ణా జలాలు ప్రతిరోజూ సరఫరా చేస్తే బాగుండు. గ్రామంలో మురికి కాల్వలు లేక మురుగు రోడ్లపై పారి దుర్వాసన వస్తోంది.

– రజియాబీ, కాశవారిగూడెం

మురుగు నీరు రోడ్లపై పారుతోంది



మా గ్రామంలోని వీధుల్లో మురుగు కాల్వలు లేక నీరు రోడ్లపై పారుతోంది. విద్యుత్ తీగలు అంతా అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఇటీవల నూతనంగా బీటీ రోడ్డు మంజూరైంది. రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. గ్రామంలో అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి.

– రమేష్, కాశవారిగూడెం

విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దు



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

నల్లగొండ టౌన్: ప్రైవేట్ పాఠశాలల్లో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుతున్న విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో మారుపాక కిరణ్, జగన్‌నాయక్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యపోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలి

నల్లగొండ టౌన్ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణకు కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికుల సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే విధానాలను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు. కార్యక్రమంలో అవుట రవీందర్, సైదాచారి, అద్దంకి నర్సింహ, శంకర్, బుచ్చిరాములు, శేఖర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

నల్లగొండ టూటౌన్: వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 50 మంది విద్యార్థులకు గురువారం నల్లగొండలోని నేస్తం కార్యాలయంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, కస్తూరి ఫౌండేషన్ బాధ్యుడు పిన్నింటి నరేందర్‌రెడ్డి బ్యాగులు, నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో నేస్తం సొసైటీ అధ్యక్షుడు వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, సొసైటీ ప్రధాన కార్యదర్శి చామంతి, సుధాకర్ పాల్గొన్నారు.

ఉద్యోగుల మహాధర్నా జయప్రదం చేయాలి



మహాధర్నా వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

నల్లగొండ టూటౌన్: ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈనెల 12న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ జిల్లా అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి కోరారు. మహాధర్నా వాల్ పోస్టర్లను గురువారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఏజెన్సీ విధానం రద్దు చేయాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి పే స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగికి ఏడాదికి రూ.1000 చొప్పున ఇంక్రిమెంట్, అన్ని శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సెలవులను 15 నుంచి 30 రోజులకు పెంచాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మురళి, రాష్ట్ర సమన్వయకర్త లింగయ్య, కోశాధికారి కళ్యాణి, నాగయ్య, శ్రీనివాస్, నవీన్, హైమావతి, శారద, రవికుమార్, ప్రణీత్, అనంతచారి, ఫసహత్ అలీ, జహీర్ పాల్గొన్నారు.

యూరియా కొరత తీర్చాలి

చిట్యాల: రైతులకు యూరియా కొరత తీర్చాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ ఆధ్వర్యంలో గురువారం చిట్యాల తహసీల్దార్ కృష్ణనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో సంఘం జిల్లా నాయకులు అర్రూరీ శ్రీను, నెల్లికంటి నర్సింహ, పంది నరేష్, దేశబోయిన నర్సింహ, నాతి వెంకట్రామయ్య, రూపని ఇద్దయ్య తదితరులున్నారు.

తహసీల్దార్‌కు ఫిర్యాదు

చిట్యాల పట్టణంలో పలు కాలుష్య కారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కృష్ణనాయక్‌ను కోరారు. వారిలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్, చికిలంమెట్ల అశోక్, మాస శ్రీనివాస్, కన్నెబోయిన మహాలింగం, పల్లె వెంకన్నగౌడ్, కందాటి చంద్రారెడ్డి, గోవర్ధన్, మల్లారెడ్డి ఉన్నారు.



తహసీల్దార్ కృష్ణనాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

రక్తనాళాల వ్యాధితో బాధపడుతున్న మహిళకు అరుదైన శస్త్రచికిత్స

నల్లగొండ టౌన్: రక్తనాళాల వ్యాధితో బాధపడుతున్న మహిళకు అరుదైన శస్త్ర చికిత్స అందించి, ప్రాణాలు కాపాడినట్లు మలక్‌పేట యశోద ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ రంజిత్‌కుమార్, డాక్టర్ రంగ సంతోష్‌కుమార్ తెలిపారు. గురువారం నల్లగొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు, చిట్యాల మండల కేంద్రానికి చెందిన గౌరు అరుణ కుడిభుజం తీవ్రమైన నొప్పి, వాపుతో బాధపడుతూ తమ ఆస్పత్రికి వచ్చిందన్నారు. పరీక్షలను నిర్వహించిన తరువాత ఆమె రెహమటటైడ్ ఆర్థరైటిస్ (రక్తనాణాలకు సంబంధించిన) వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించి పరీక్షలు చేశామని తెలిపారు. కుడిభుజంలో ఉన్న రక్త నాళాలు చిట్లిపోయి రక్తస్రావం అయ్యి నొప్పి తీవ్రంగా ఉందన్నారు. ఆమెకు సర్జరీ చేసి చిట్లిపోయిన రక్త నాళం వద్ద స్టంట్ ఏర్పాటు చేసి రక్తప్రసరణ సక్రమంగా జరిగే విధంగా చేసినట్లు చెప్పారు. సమావేశంలో ఆస్పత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, వాసుకిరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ రంజిత్‌కుమార్

నేటితో ముగియనున్న ఓపెన్ ఇంటర్ ప్రవేశాల గడువు

నాంపల్లి: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఓపెన్ ఇంటర్ ప్రవేశాల 2025–26లో ప్రవేశాలకు పొందేందుకు శుక్రవారం గడువు ముగియనుందని కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, ప్రిన్సిపాల్ గంధం మోహన్ గురువారం తెలిపారు. వివరాలకు 9160389007ను సంప్రదించాలని కోరారు.

మొక్కలు సిద్ధం చేయాలి

తిప్పర్తి: వనమహోత్సవానికి నర్సరీల్లోని మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని నర్సరీని పరిశీలించారు. మండల కేంద్రంలోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నర్సింహ ఉన్నారు.

నేటి నుంచి బోనాల ఉత్సవాలు

నకిరేకల్: నకిరేకల్‌లోని సంతోష్‌నగర్‌లో స్వయంభూ కాళికామాత దేవాలయంలో శుక్రవారం నుంచి ఆదివారం వరకు ఆషాడ బోనాల ఉత్సవాలు నిర్వహించనున్న సందర్భంగా రూపొందించిన ప్రచార కరపత్రాలను గురువారం ఆలయ కమిటీ ప్రతినిధులు విడుదల చేశారు. 11న అమ్మవారికి కూరగాయల అలంకరణ, 12న అమ్మవారి ఉత్సవ విగ్రహ శోభ యాత్ర, 13న బోనాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవి శంకర్, గౌరవ అధ్యక్షుడు కందాల లక్ష్మీనారాయణరెడ్డి, ఆలయ అధ్యక్షుడు గర్రె మురళీమోహన్, ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీను, పరమేష్, యాదగిరి, అంబేద్కర్,

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న రెండు దుకాణాలకు జరిమానా

నల్లగొండ టూటౌన్: నీలగిరి పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న దుకాణాలను మున్సిపల్ అధికారులు గురువారం తనిఖీ చేశారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న రెండు దుకాణాలకు ఒక్కో దుకాణానికి రూ.వేయి చొప్పున జరిమానా విధించారు. మరోసారి నిషేధిత ప్లాసిక్ కవర్లు వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో సానిటరీ ఇన్‌స్పెక్టర్ నంధ్యాల ప్రదీప్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్లను పనిలో పెట్టుకున్న దుకాణాదారులపై కేసు

నకిరేకల్: నకిరేకల్‌లోని వివిధ షాపుల్లో గురువారం నల్లగొండ ఆపరేషన్ ముస్కాన్ బృందం తనిఖీలు నిర్వహించింది. పట్టణంలోని రెండు దుకాణాల్లో పని చేస్తున్న ఇద్దరు బాలకార్మికులను గుర్తించి, వారికి విముక్తి కల్పించారు. దుకాణ యజమానులపై కేసు నమోదు చేశారు. తనిఖీల్లో ఆపరేషన్ ముస్కాన్ టీం ఎస్సై వస్కుల జయదేకర్ పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ అందజేత

నకిరేకల్: మండలంలోని గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో సమీప భూపతి కుంటకు చెందిన వంగాల శ్రీనివాస్‌రెడ్డి తన కుమార్తె, కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు రూ.12 వేలు విలువ చేసే నోట్ పుస్తకాలు, స్పీకర్ బాక్స్, కుర్చీలు, షూస్, బ్యాగులు అందజేశారు. అదేవిధంగా గొల్లగూడేనికి చెందిన చిరబోయిన భిక్షం యాదవ్ పాఠశాలలో స్పీకర్, చైర్ల కోసం రూ.8 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మేకల నాగయ్య, పాఠశాల హెచ్ఎం గుండగోని జయశంకర్, సహ ఉపాధ్యాయురాలు సుస్మిత పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుక



నకిరేకల్: సాయి మందిరంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు



ముషంపల్లి రోడ్డులోని సాయి ఆలయంలో పూజలు చేస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు

రామగిరి(నల్లగొండ): గురు పౌర్ణమి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని బ్రహ్మంగారి గుట్ట వద్ద గల శారదాంబ గురుకుల వేద పాఠశాలలో గురువారం గురు పూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పాఠశాలలోని విద్యార్థులకు కాంపిటేటివ్ ఎగ్జామ్స్ నిర్వహించారు. అనంతరం వారికి బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో గురువు వెంకటేశ్వర శర్మ, బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మురళీకృష్ణ, నర్సిరెడ్డి, పెండ్యాల రవీందర్, మధు, వనమా రమేష్, వాసు పాల్గొన్నారు.

శివాజీనగర్‌లో..

శివాజీ నగర్‌లోని షిరిడీ సాయిబాబా మందిరంలో సాయినాథుడికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఏనుగుల లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ మందడి మధుసూదన్ రెడ్డి, ప్రధాన పూజారి మురళీధర శర్మ, ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, మేరెడ్డి నరసింహారెడ్డి, బిపిన్ పాండే, శశిధర్ శర్మ ఉన్నారు.

ముషంపల్లి రోడ్డులో..

ముషంపల్లి రోడ్డులోని సాయి నగర్ కాలనీలో ఉన్న సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి నిర్వహించారు. ఉదయం కాగడ హారతి, విఘ్నేశ్వర పూజ అనంతరం సాయిబాబాకు అభిషేకం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బుర్రి భూపతి రెడ్డి, వైస్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, కార్యనిర్వహణ అధ్యక్షుడు సిరిగిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి కోటిరెడ్డి, జాలిపర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని శ్రీసాయిమణికంఠ దేవాలయం, అయిటిపాముల గ్రామంలోని శ్రీసాయిబాబా దేవాలయాల్లో గురువారం గురుపౌర్ణమి వేడుక నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, మాజీ ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జెడ్పీటీసీ బలరాములు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): గురు పౌర్ణమిని పురస్కరించుకుని నల్లగొండలోని హిందూపూర్ లో ఉన్న శంకరాశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శంకరానందగిరి మహరాజ్ ఆధ్వర్యంలో రుద్ర చండీ హోమం, కాలభైరవ హోమం, నవగ్రహ శాంతి హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ సేవకులు పెరిక ఉమామహేశ్వర్, పడిదల నవీన్ కుమార్, వరకాంతం రాజేష్‌రెడ్డి, హనుమంతరెడ్డి, నగేష్, దుర్గ, వెంకన్న, జగన్, సుష్మా, కలమ్మ, రోజా, అశోక్ పాల్గొన్నారు.

నకిరేకల్: నకిరేకల్‌లోని శ్రీ ఐశ్వర్యసాయి మందిరంలో గురువారం గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. సాయినాథుడికి 108 కలశాలతో పంచామృత అభిషేకం జరిపించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో ఆలయ చైర్మన్ వనమా వేంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి వెంకటరమణ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : గురుపౌర్ణమి సందర్భంగా మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంధర స్వామి దేవాలయం, శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ఉత్సవమూర్తులకు అభిషేకాలు, హారతి నిర్వహించారు. పోతులూరి వీరబ్రహ్మేంధర స్వామి దేవాలయ అర్చకుడిని భక్తులు సన్మానించారు. దేవాలయాల చైర్మన్లు ప్రసాద్, సోమయ్య, శ్రీనివాస్, కొండల్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.



నల్లగొండలోని రాఘవేంద్ర కాలనీలో పూజల్లో పాల్గొన్న భక్తులు



శివాజీనగర్‌లోని సాయిబాబా దేవాలయంలో బారులుదీరిన భక్తులు



హిందూపూర్‌లోని శంకరాశ్రమంలో భక్తులకు దుస్తులు అందజేస్తున్న శంకరానందగిరి



కట్టంగూర్‌లో సాయిబాబా విగ్రహానికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రాఘవేంద్ర కాలనీలో పూజల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు

గురువులకు సన్మానం



రాపోలు వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ టౌన్ : గురుపూర్ణిమ సందర్భంగా గురువారం బీజేపీ కార్యాలయంలో ఉచిత యోగా శిక్షణను నిర్వహిస్తున్న రాపోలు వెంకటేశ్వర్లు, సింగం ప్రవీణ్‌ను బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ సన్మానించారు. కార్యక్రమంలో ఆలంపల్లి శేఖర్, భజరంగప్రసాద్, లింగారెడ్డి, యాలాద్రి, రమేష్, కనకయ్య, రవీందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజీవ్, భార్గవి శ్రీను, వనం శ్రవన్, భూషన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పెద్దకాపర్తిలో గురుపూజోత్సవం

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఉన్న జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసీ మాజీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లుకేందర్‌రెడ్డి, మాజీ ప్రధానోపాధ్యాయుడు చంద్రమౌళి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మునుగోడు: గురుపౌర్ణమి సందర్భంగా మునుగోడు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను గురువారం బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, మాదగోని నరేందర్ గౌడ్, కర్నాటి లింగయ్య, పందుల యాదయ్య, శేఖర్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్: నకిరేకల్‌లోని న్యూ విజన్ స్కూల్‌లో గురువారం గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. వేడుకల్లో మాతృశక్తి సంస్థ అధ్యక్షురాలు బుద్దె సత్యవతి పాల్గొన్నారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ అశోక్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలలో స్టేజీ నిర్మాణానికి శంకుస్థాపన

గట్టుప్పల్: మండల పరిధిలోని అంతంపేట గ్రామ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సామాజికవేత్త పెద్దకూలి సతీష్ గౌడ్ రూ.2లక్షలు తన సొంత ఖర్చులతో చేపట్టిన స్టేజీ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఆగస్టు 15 వరకు నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జబర్దస్త్ ఫేమ్ జీవన్, టీడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లికార్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

13న కంటి వైద్య శిబిరం

మర్రిగూడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 13న నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ గురువారం కోరారు. అవసరం ఉన్న వారిని గుర్తించి హైదరాబాద్‌లో ఆపరేషన్ చేయించనున్నట్లు పేర్కొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభం

చండూరు: చండూరు మున్సిపాలిటీలో నూతనంగా రెండు ట్రాన్స్‌ఫార్మర్లను కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రారంభించారు. అయ్యప్ప నగర్, సర్దార్ కాలనీల్లో లోవోల్టేజీ సమస్య తీరుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్, మున్సిపాలిటీ పరిశీలకుడు గంట సత్యం, నాయకులు దోటి వెంకటేశ్, కోడి శ్రీనివాసులు, మారయ్య, జనార్దన్, మల్లేష్, లింగయ్య, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కంపచెట్ల తొలగింపు

చండూరు: చండూరు మున్సిపాలిటీ 1వ వార్డులోని శ్రీరామ కాలనీలో ఇళ్ల మధ్యన పెరిగిన కంపచెట్లను బీజేపీ అధ్యక్షుడు పందుల సత్యం తన సొంత ఖర్చులతో జేసీబీ సాయంతో తొలగించారు. కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. ఈమేరకు కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.